తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం
4 నవంబర్ 2025
పేజీలు : 08





మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, గాయపడినవారికి రూ.50 వేలు సహాయం ప్రకటించారు. పీఎం మోదీ ప్రధానమంత్రి రాష్ట్రీయ రిలీఫ్ ఫండ్ నుంచి మృతులకు రూ.2 లక్షలు, గాయపడినవారికి రూ.50 వేలు ప్రకటించారు. ట్రాన్స్‌పోర్ట్ మంత్రి పొన్నం ప్రభాకర్ ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితులు పరిశీలించారు. ఆర్టీసీ ఎండీ నాగి రెడ్డితో మాట్లాడి ప్రమాద కారణాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రమాదానికి కారణాలపై పరిశోధనకు ఆదేశాలు జారీ చేసింది. ఈ ప్రమాదం ఓ కుటుంబంలో అంతులేని విషాదం నింపింది. వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణం గాంధీనగర్‌కు చెందిన ఎల్లయ్యగౌడ్ ముగ్గురు కుమార్తెలు తనూష, సాయిప్రియ, నందిని మరణించారు. హైదరాబాద్‌లోని కోఠి మహిళా కళాశాలలో చదువుతున్న ముగ్గురూ గత నెల 15న పెళ్లి వేడుకలో సందడిగా గడిపారు.

# మృత్యుఘోష



## చేవెళ్ల బస్సు ప్రమాదంలో 19 మంది మృతి

### ఒకే కుటుంబంలో ముగ్గురు అక్కాచెల్లెళ్లు

- శోకసముద్రంలో ఎల్లయ్యగౌడ్ కుటుంబం
- కంకర లారీ ఆర్టీసీ బస్సును ఢీకొట్టడంతో హృదయవిదారక దుర్ఘటన
- ఎమ్మెల్యే కాలె యాదయ్యపై ప్రజల ఆగ్రహం..
- రోడ్డు విస్తరణ ఆలస్యంపై నిరసన
- సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి..
- మృతులకు రూ.5 లక్షలు, గాయపడినవారికి రూ.50 వేలు సాయం

**చేవెళ్ల, నవంబర్ 03 జనం సాక్షి :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తాండూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళ్తున్న లారీ ఢీకొట్టడంతో 19 మంది మృతి చెందారు. మరో 19 మంది తీవ్రంగా గాయపడ్డారు. హైదరాబాద్–బీజాపూర్ హైవేపై ఉదయం 6.30 గంటల సమయంలో ఈ దుర్ఘటన జరిగింది. బస్సులో 70 మంది ప్రయాణికులు ఉండగా, ఎక్కువ మంది విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు. ఆదివారం సెలవు ముగిసి హైదరాబాద్‌కు వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. లారీ రొటేషన్‌లో వెళ్తూ బస్సును తల్లడి చేసింది. కంకర లోడు బస్సుపై పడిపోవడంతో ప్రయాణికులు దాని కింద కూరుకుపోయారు. మృతుల్లో 10 మంది మహిళలు, 8 మంది పురుషులు, ఒక చిన్నారి ఉన్నారు. బస్సు ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయింది. ప్రయాణికుల ఆర్తనాదాలు ఆ ప్రాంతాన్ని హృదయవిదారకంగా మార్చాయి. పోలీసులు, అగ్నిమాపక దళం, ఆర్టీసీ సిబ్బంది తక్షణం సహాయ చర్యలు చేపట్టారు. మూడు జేసీబీల సహాయంతో కంకరలో కూరుకుపోయిన మృతదేహాలను బయటకు తీశారు. గాయపడినవారిని చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా. చేవెళ్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో 19 మృతదేహాలకు పోస్ట్‌మార్టం పూర్తి చేసి కుటుంబాలకు అందజేశారు. గాయపడినవారిలో 5 మంది పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు తెలిపారు. వారిని గాంధీ, ఒస్మానియా ఆసుపత్రులకు తరలించారు. టీఎస్ 34 టీఏ 6354 నంబరు బస్సు తాండూరు నుంచి ఉదయం 4.40 గంటలకు బయల్దేరింది. బస్సు కండక్టర్ రాధకు గాయాలు అయ్యాయి. సహాయ చర్యల సమయంలో చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ ఎడమ కాలుకు గాయపడ్డారు. ప్రమాదంతో హైవేపై భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. చేవెళ్ల–వికారాబాద్ మార్గంలో వాహనాలు కొన్ని గంటలు నిలిచిపోయాయి. పోలీసులు ట్రాఫిక్ డైవర్ట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసి, అధికారులకు సహాయ చర్యలు వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు.






➤ మెయిన్‌లో..

# పట్టు వదలని విక్రమార్కుడు...
# పరిగి ఎమ్మెల్యే టీఆర్ఆర్ కృషి

- హైదరాబాద్-మన్నెగూడ పోర్వేలైన్ రోడ్డు పనులు ప్రారంభం
- సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన... గత ప్రభుత్వం పట్టించుకోలేదు
- మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నిర్లక్ష్యం... బాధాకరం
- యువ నేత రాఘవేందర్ అభినందన

**దోమ నవంబర్ 03 జనం సాక్షి :** హైదరాబాద్–బీజాపూర్ హైవేపై మన్నెగూడ వరకు పోర్వేలైన్ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. తమన్నా రామ్మోహన్ రెడ్డి (టీఆర్ఆర్) పట్టు వదలని కృషి వల్లే ఈ పనులు మొదలయ్యాయని సీఎం ప్రశంసించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు ఉన్నా చేవెళ్ల కాన్స్టెన్సీకి పనిచేసిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పట్టించుకోకపోవడం బాధాకరమని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతి త్వరలోనే ఈ రోడ్డు పనులు ప్రారంభించడం సంతోషకరమని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ రోడ్డు గురించి అత్యధికంగా కష్టపడిన ఏకైక వ్యక్తి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ తమన్నా రామ్మోహన్ రెడ్డి అని, ఎన్నో కేసులు ఉన్నప్పటికీ వాటిని కాంప్రమైజ్ చేసి ఈరోజు పనులు మొదలుపెట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇటువంటి ప్రజల గుండెల్లో ఎల్లప్పుడూ ఉండే నాయకులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి అని కొనియాడారు. మోత్కూర్ కాంగ్రెస్ యువ నాయకుడు కొత్తపేట రాఘవేందర్ ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ తరపున, వికారాబాద్ జిల్లా ప్రజల తరపున టీఆర్ఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. టీఆర్ఆర్ కృషి వల్ల ఎంతో మంది మాట్లాడుతున్నారని, ఈ రోడ్డు పూర్తయితే ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రాఘవేందర్ అభిప్రాయపడ్డారు.





# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ



**కేశంపేట్, నవంబర్ 3 (జనంసాక్షి) :** మండల పరిధిలోని నిర్ధవెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులు తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఇండ్ల నిర్మాణంతో పేదల ఎన్నో ఏండ్ల సొంతింటి కల నెరవేరుతుందన్నారు. అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను నిర్మించిస్తుందని భాస్కర్ గౌడ్ అన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారు లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్త శ్రీశైలం , మాజీ ఉప సర్పంచ్ సర్పంచ్ కాజా పాషా, నాయకులు దిద్దెల ముత్యాలు, వెంకట్ రెడ్డి, రాజేందర్, దిద్దెల ప్రవీణ్, రామకృష్ణ, దిద్దెల బాలస్వామి, బోడ రాజేష్, పట్నం జంగయ్య,దిద్దెల మహేష్, బోడ జంగయ్య బోడ ఆంజనేయుల పాల్గొన్నారు.

# బీసీలకు రిజర్వేషన్లు కల్పించాల్సిందే

### డీఎస్పీ మండల అధ్యక్షుడు మహిపాల్



**కేశంపేట, నవంబర్. 3 (జనంసాక్షి) :** రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు విద్య , ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు మహిపాల్ స్పష్టం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో తహసిల్దార్ రాజేందర్ రెడ్డి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లును గవర్నర్ ఆమోదించిన తర్వాత శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో 9వ షెడ్యూల్లో చేర్చాలన్నారు. బిల్లు అమలుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాలు నిర్వహించి కేంద్రంపై ఒత్తిడి చేయాలన్నారు . రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కంటే ముందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలుపరచాలన్నారు. నామినేటెడ్ పోస్టులు, కమిషన్లు , సలహా మండలలో బీసీ , ఎస్టీ, ఎస్సీలకు 90% ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. రిజర్వేషన్లు కల్పించే వరకు బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యక్రమాలు చేపడతామని మహిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఇంచార్జ్ బి.రమేష్, రమేష్ గౌడ్, నరేష్ , జావిద్ , నరేష్ యాదవ్ , యాదగిరి యాదవ్, పురుషోత్తం, కృష్ణా, ప్రవీణ్, కుమార్, పాల్గొన్నారు.

# పరిశుధ్య కార్మికులను పర్మనెంట్ చెయ్యాలి

### ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు శివ బాబు



**శామీర్ పేట్ (జనంసాక్షి):** పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చెయ్యాలని, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని కోరుతూ సోమవారం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ విజయేం దర్ రెడ్డి కి ఐఎఫ్టియు నాయకులు పలు డిమాం డ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఇందిరమ్మ ఇండ్లు, తదితర సమస్యలు పరిష్కరించేలా చూసేలా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు శివబాబు, తూంకుంట మున్సిపల్ పరిశుద్య కార్మిక యూనియన్ నాయకులు జి.స్వామి, డి.యాదయ్య, యు.మహేష్,, వీరస్వామి, నరేష్ పాల్గొన్నారు.

# రైతులకు మద్దతు ధర కోసమే సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు

## కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలి

### కోట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య,వైస్ చైర్మన్ నారాయణరెడ్డి





**పెద్దేముల్ నవంబర్ 03 (జనంసాక్షి) :** ఆరుగాలం కష్టించి పండించిన పత్తి పంటలకు మద్దతు ధర కల్పించేందుకే ప్రభుత్వం సీసీఐ కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తుందని,కోట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య,వైస్ చైర్మన్ నారాయణరెడ్డి అన్నారు. తాండూర్ శాసనసభ్యులు బుయని. మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం పెద్దేముల్ మండల కేంద్రంలోని మారేపల్లి సమీపంలో గల సుమిత్ర కాటన్ మిల్, మంగళం జిన్నింగ్ మిల్లులో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ,కోటపల్లి మార్కెట్ ఇంచార్జ్ కార్యదర్శి మహమ్మద్ ఫసియోద్దీన్ ,స్థానిక నాయకులు, సంబంధిత అధికారులతో కలిసి ప్రారంభించామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులందరూ కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకొని మిల్లులకు పత్తి తీసుక రావాలని సూచించారు. గత సంవత్సరంలో రెండు మిల్లులు మంచి లాభాల్లో నడిచాయని తెలిపారు. ఈ సంవత్సరం అధిక వర్షాల వల్ల పత్తి లో కొంత తేమ ఎక్కువైన,సిసిఐ యాజమాన్యంతో మాట్లాడి రైతులకు లాభం చేకూర్చే విధంగా చూస్తామని అన్నారు. అలాగే జిన్నింగ్ మిల్లులలో రైతులను ఎవరైనా మోసం చేసే విధంగా వ్యవహరిస్తే మా దృష్టికి తీసుకొని వస్తే మేము ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి,మీ సమస్యలు చెప్పి జిన్నింగ్ మిల్లుల పైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ముఖ్యంగా రైతులు దళారీలా వద్దకు వెళ్లి మోసపోకుండా ఉండేవిదంగా పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటుచేసి ప్రారంభించిందన్నారు. 8శాతం తేమతో రూ.8110 లకు పత్తి పంటకు ప్రభుత్వ మద్దతు ధర ప్రకటించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని ఎప్పుడు రైతుల మేలు కోరుతుం దని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు.కోట్ పల్లి,మార్కెట్ కమిటీడైరెక్టర్లు.హరిసుధన్ రెడ్డి,ఇక్బాల్, అక్బర్, రమేష్. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నల్ల ఎల్లారెడ్డి. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్ము గోపాల్ రెడ్డి. పి మహిపాల్. శ్రీనివాస్ రెడ్డి.చిట్టెపు రాఘవేందర్ రెడ్డి, ఉప్పరి మల్లేశం.కోట్ పల్లి బంద్యయ్య,డి వై నర్సిములు.మైపూస్. మంగళం జిన్నింగ్ మిల్ యజమానులు,అల్లేంకల సంతోష్ కుమార్ గుప్తా,మొహమ్మద్ నయీమ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సేవా సమితి అడ్వెంచర్ శిబిరానికి

## ఎం.ఎస్.సిఎస్. మూడవ సంవత్సరం విద్యార్థిని సి.మమతా ఎంపిక



**శామీర్ పేట్ (జనంసాక్షి):** తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల శామీర్ పేట్‌లో చదువుతున్న ఎం.ఎస్.సిఎస్ మూడవ సంవత్సరం విద్యార్థిని సి. మమతా జాతీయ సేవా సమితి (ఎన్ఎస్ఎస్) జాతీయ స్థాయి అడ్వెంచర్ శిబిరానికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఇష్రత్ తెలిపారు. ఈ శిబిరం హిమాచల్ ప్రదేశ్‌లోని మనాలిలో నవంబర్ 10 నుండి 19, 2025 వరకు జరగనుంది.ఈ సందర్భంగా డాక్టర్ ఇష్రత్ మాట్లాడుతూ.. అడ్వెంచర్ క్యాంప్‌లో పాల్గొనడం విద్యార్థులలో ధైర్యం, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతాభావం పెంపొందించడంలో సహకరిస్తుంది అని అన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కె.అనిత, ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిధిలో అక్టోబర్ నెల 27న నిర్వహించిన ప్రతిష్ఠాత్మక అడ్వెంచర్ క్యాంపు సెలక్షన్‌లో కఠిన స్థాయి సామర్థ్య పరీక్షల్ని ఎదుర్కొని మమత ఎంపికైందని తెలిపారు. ఈ శిబిరంలో దేశవ్యాప్తం గా వివిధ రాష్ట్రాల నుంచి ఎంపికైన వాలంటీర్లు పాల్గొని పర్వతారోహణ, ట్రెక్కింగ్, సేవా కార్య క్రమాలు నిర్వహించనున్నారని పేర్కొన్నారు. విద్యార్థిని సి. మమతా సాధనపై ఉపాధ్యాయులు డాక్టర్ ఏ. చేతన (వైస్ ప్రిన్సిపల్), డాక్టర్ వి. స్రవంతి (అకడమిక్ వైస్ ప్రిన్సిపల్) అభి నందించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్ విద్యార్థిని కృషి, నిబద్ధత కళాశాలకు గర్వకారణ మని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమె ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కె. అనితను కూడా అభినందిస్తూ, కళాశాల తరపున విద్యార్థిని ఎంపిక కావడం గర్వకారణమని పేర్కొన్నారు.

# జాబ్ మేళాకు విశేష స్పందన

**హబ్సిగూడ,నవంబర్ 03 (జనంసాక్షి):** సమగ్ర శిక్ష – వృత్తి విద్యా విభాగం ఆధ్వర్యంలో ఉప్పల్ జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో పలు బహుళ జాతి కంపెనీలు హాజరై 1200 మంది అభ్యర్థులను ఇంటర్వ్యూ చేశారు. వీరిలో 250 మందిని ఎంపిక చేసి నియామక పత్రాలను అందజేశారు. రాధారెడ్డి, వెంకటనారాయణ, జాబ్ మేళా సమన్వయ అధికారి నాగేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపల్ శిరీష పాల్గొన్నారు.



ఈ రోజు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా నవీన్ యాదవ్ గెలుపు కోసం కాంగ్రెస్ అభ్యర్థి రెహమత్ నగర్ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ,మాల్ రెడ్డి రామ్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, జిహెచ్ఎంసీ ఫ్లోర్ లీడర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఎమ్మార్వోకు వినతి



**యాచారం, నవంబర్ 03 (జనంసాక్షి):** బీసీల 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై వెంటనే ఆమోదం తెలపాలని సీనియర్ అడ్వకేట్ ముక్తాల యాదయ్య గౌడ్ డిమాండ్ చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి కమిటీ పిలుపుమేరకు బిసి ఎస్సి, ఎస్టి జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం యాచారం తహశీ ల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వోకి 42 శాతం రిజర్వేషన్ సాధనకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నేతలు మాట్లాడు తూ 42శాతం బీసీ రిజర్వేషన్స్ అమలు స్థానిక సంస్థల ఎన్నికలు బహిష్కరించాలని పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్స్ సాధన కోసం మరో స్వాతంత్ర పోరాటం లా ఉద్యమించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష బృందాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి ప్రధానమంత్రి , రాష్ట్రపతిని కలిసి బీసీ రిజర్వేషన్ల సమస్యకు పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ ఆకుల బిక్షపతి, దార చెన్నయ్య, గణేష్, బుగ్గరాములు,బిక్షపతి,గోరటి వెంకటేష్,మహేందర్, ముచ్చర్ల యాదగిరి, సైతాన్ బాలరాజ్, జెఏసి నాయకులు పాల్గొన్నారు.

# విద్య, వైద్య కళాశాలలు కొడంగల్ మండలంలోనే నిర్మించాలి

- ముఖ్యమంత్రి కార్యాలయానికి
- పోస్ట్ కార్డ్స్ ద్వారా తమ అభిప్రాయాలను పంపిన కేడిపి జెఏసి నాయకులు



**కొడంగల్, నవంబర్ 03 (జనంసాక్షి):** కేడిపి జేఏసీ ఆధ్వర్యంలో మెడికల్, వెటర్నరీ,సమీకృత గురుకుల పాఠశాలలు,కళాశాలలు శంకుస్థాపన చేసిన స్థలంలోనే నిర్మించాలనే ఉద్దేశంతో విద్యార్థులు, ఉద్యోగ, ఉపాధ్యాయ,ప్రజా సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు,వ్యాపార సంస్థలు, విద్యావంతులు, మేధావులు,సామాన్య ప్రజానీకం పోస్ట్ కార్డు ద్వారా తమ యొక్క అభిప్రాయాలను పోస్టు కార్డు రూపంలో మన ఎమ్మెల్యే,రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయానికి తపాలా కార్యాలయం ద్వారా పంపించడం జరిగింది.ఈ సందర్భంగా కేడిపి జేఏసీ కో కన్వీనర్స్ ఎరన్ పల్లి శ్రీనివాస్, యు.రమేష్ బాబు, మాసాని వెంకటయ్యలు మాట్లాడుతూ ప్రపంచాన్ని శాసిస్తున్న విద్యా, వైద్యం మీరు అసెంబ్లీలో చెప్పినట్లు వెనుకబడిన కొడంగల్ ప్రాంతంలోనే నిర్మించాలని ఈ ప్రాంత బిడ్డల మనోభావాలు, అభిప్రాయాలు దృష్టిలో ఉంచుకొని ఈ ప్రాంత ప్రజలు సర్వతోముక అభివృద్ధి సాధించాలంటే కచ్చితంగా విద్యా, వైద్య కళాశాలలు ఇక్కడనే నిర్మించాలని తద్వారా అన్ని రంగాల్లో ఈ ప్రాంతం అభివృద్ధి చెందడానికి అవకాశం ఉందని విద్యా,వైద్య కళాశాలలు ఈ ప్రాంతంలో కడితే మిమ్మల్ని చిరస్థాయిగా కొడంగల్ ప్రాంతం రుణపడి ఉంటుందని గుర్తు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేడిపి జేఏసీ నాయకులు డి.రమేష్ బాబు, డాక్టర్ నవాజ్,అంజి,మల్కప్ప, వికార్,రుక్నుద్దీన్, శేఖర్,,సాయిలు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీస కరుణాకర్ రెడ్డి




**కేశంపేట, నవంబర్ (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఉన్న అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు అవుతాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీస కరుణాకర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో గ్రామంలో ఉన్న అర్హులను గుర్తించి దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇచ్చేందుకు తమ వంతు కృషి చేస్తామని కరుణాకర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అవినాష్ గౌడ్, నాయకులు చిట్టి రెడ్డి వెంకట్ రెడ్డి, గుత్తి చంద్రయ్య, లాలమోని చంద్రయ్య, రామ్ రెడ్డి, ఉడికావత్ రవి నాయక్ ఉడిత్యావత్ రవి నాయక్ , అల్వాల కృష్ణ , రొయ్యల నర్సింలు , పొలమోని అంజయ్య, కందన చంద్రయ్య పాల్గొన్నారు.

## శివాలయాలలో ఘనంగా కార్తీక మాసం పూజలు



**శామీర్ పేట (జనంసాక్షి):** ఉమ్మడి మండలంలో ఘనంగా కార్తీక మాసం పూజలు నిర్వహించారు. కార్తీక మాసంలో రెండవ సోమవారం పురస్కరించుకొని ఉమ్మడి శామీర్ పేట మండలంలోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం భక్తులు పెద్ద ఎత్తున శివా లయాలకు తరలి వెళ్లి ఆయా గ్రామాలలో స్వామి వార్లకు అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. మండల కేంద్రం శామీర్ పేటలో శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి (శివాలయం) ఆలయంలో ప్రధాన అర్చకులు గడియారం మురళీధర్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి రుద్రాభిషేకం అర్చన మంత్రపుష్పం చేశారు.భక్తుల గోత్ర నామాలతో అర్చన చేయగా భక్తులు స్వామివారికి పాలాభిషేకం నిర్వహించారు. భక్తులు ఉదయం నుంచి పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. రాత్రికి ఆయా గ్రామాలలోని శివాలయా ల్లో కార్తీకదీపాలను వెలిగించారు. ఉమ్మడి శామీర్ పేట మండలంలోని దేవరయాంల్, అలియాబాద్, తుర్కపల్లి, మజీద్ పూర్, లాల్ గడి మలక్ పేట, జగ్గం గూడా, కొల్తూర్, కేశవరం, మూడు చింతల పల్లి, నాగిశెట్టిపల్లి, లక్ష్మాపూర్, ఉద్దమర్రి, పొన్నాల, బొమ్మ రాశి పేట తదితర గ్రామాలలో శివాలయా లకు భక్తులు పెద్ద ఎత్తున తరలివెళ్లి పూజలు చేశారు.

## నూతన ఇందిరమ్మ ఇల్లుకు గృహ ప్రవేశంను ప్రారంభించిన ఏఎంసి చైర్మన్ నర్సింలు యాదవ్



**శామీర్ పేట్ (జనంసాక్షి):** మూడు చింతలపల్లి మున్సిపాలిటీలోని కేశవరం గ్రామంలో రాగుల అర్చనగారి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొని ఇందిరమ్మ ఇల్లును ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సిములు,మూడు చింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేశం, ఏ బ్లాక్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ రెడ్డి,ఆర్టిఏ మెంబర్ జైపాల్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గోనె మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ హనుమంత రెడ్డి, రవీందర్ రెడ్డి, విశ్వేస్ సెట్, శిల్పా యాదగిరి, బసవ రెడ్డి , గడ్డం రమేష్, వీరేశం సేటు, బాల నరసింహ, వెంకట్ రెడ్డి, లక్ష్మణ్, నర్సింగరావు, నరసింహులు వెంకటేష్, పాల్గొన్నారు.

## హబ్సిగూడలో విద్యుత్ వినియోగదారుల దినోత్సవం



**ఉప్పల్ నవంబర్ 03 (జనంసాక్షి):** దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ హబ్సిగూడ సర్కిల్ ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారుల దినోత్సవాన్ని ఉప్పల్ కరెంట్ కార్యాలయంలో ఈరోజు నిర్వహించారు. ఈ సందర్భంగా 23 కంప్లైంట్స్ వచ్చాయని, వాటిలో ట్రాన్స్ఫారం చుట్టూ ఫెన్సింగ్ వేయాలని, లూస్ వైర్లు ఉన్నాయని, ఎక్స్ట్రా స్తంభాలు కావాలని తదితర సమస్యలు త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతి మంగళ, గురు, శనివారాల్లో ప్రజాబాట అనే కార్యక్రమం ఉంటుందన్నారు.

## ఉప్పల్ భగాయత్లో ఘనంగా లక్ష దీపోత్సవం



**ఉప్పల్ నవంబర్ 03 (జనంసాక్షి):** ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భగాయత్ కమ్యూనిటీ హాల్లో లక్ష దీపోత్సవం రెండో రోజు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీసిద్ధి బుద్ధి సమేత శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం, రుద్రాభిషేకం, భస్మలింగార్చన, మహా మంగళహారతులు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## నార్సింగిలో వృద్ధుడు అదృశ్యం



**రాజేంద్రనగర్,నవంబర్ 3 (జనంసాక్షి):** నార్సింగి గ్రామానికి చెందిన నాగ భూషణ రెడ్డి (65) నవంబర్ 2వ తేదీ రాత్రి సుమారు 8.20 గంటల సమ యంలో తన నివాసం ఫ్లాట్ నం.301, ఆర్ఆర్ ట్రోపికానా నుంచి బయట కు వెళ్లి తిరిగి రాలేదు. అదృశ్య సమయంలో ఆయన నీలం రంగు కాలర్ టీషర్ట్, నల్లరంగు ప్యాంట్ ధరించి ఉన్నాడు. ఆయన ముఖం గుండ్రంగా, తెల్లగా, తెలుగు భాష మాట్లాడగలరు. ఎవరికైనా ఈయన గూర్చి సమాచా రం తెలిసిన పక్షంలో వెంటనే నార్సింగి పోలీస్‌స్టేషన్ ఫోన్ నంబర్ 9490 617189, 9491039034 లకు సంప్రదించాలని పోలీసులు కోరారు.

## విద్యుత్ వినియోగదారుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: శామీర్ పేట్ ఏడి అశోక్ రావు



**శామీర్ పేట్ (జనంసాక్షి):** షామీర్ పేట ఏడి కార్యా లయంలో సోమవారం రోజు విద్యుత్ వినియోగదారుల దినోత్సవంలో భాగంగా 15 ఫిర్యాదులు వచ్చాయని ఎడి అశోక్ రావు తెలిపారు. ఈ సమస్యలను పరిష్కరించ డానికి పై అధికారులకు ప్రతిపాదనలు పంపిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈలు సీనియర్ లైన్మెన్లు, సబ్ ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## లెక్టరేట్ కార్యాలయంకు ప్రజలకు బస్సు సౌకర్యం కల్గించాలి

- సిపిఎం మండల కార్యదర్శి కిష్టప్ప



**శామీర్ పేట్ (జనంసాక్షి):** మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో సిపిఎం పార్టీ నాయకులు ప్రజలకు బస్సు సౌకర్యం కల్గించా లని సోమవారం రోజు వినతి పత్రం అందజేశారు. మేడ్చల్ నుండి మజీద్ పూర్ అలియాబాద్ లాల్ గడి మలక్ పేట్ బొమ్మరాసి పేట, ఉప్పరిపల్లి మీదుగా కలెక్టర్ ఆఫీసుకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే మల్లారెడ్డి కలగజేసుకొని బస్ సౌకర్యం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఎం కిష్టప్ప, మహేష్,వై ఎల్లయ్య బిజెపి తరఫున తాడేం కుమార్ పాల్గొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కలెక్టర్ ఆఫీసుకు బస్సు సౌకర్యం కల్పించగలరని వినతిపత్రం ఇచ్చి కోరమని కిష్టప్ప తెలిపారు.

# జిల్లాలో రోడ్డు ప్రమాద ఘటన చాలా బాధాకరం

- **యూత్ కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవర్ధన్**

**వికారాబాద్ నవంబర్ 3, (జనంసాక్షి):** సోమవారం నాడు ఉదయం చేవెళ్ల ప్రాంతంలో మీర్జాపూర్ గేటు దగ్గర ఆర్టీసీ బస్సు లారీ ఢీకొని బస్సులో ప్రయాణిస్తున్నటువంటి ప్రయాణికులు 24 మంది మృతి చెందడం మిగతా వారికి ప్రమాదకర గాయాలు కావడం చాలా బాధాకరమైన విషయమని, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన యూత్ కాంగ్రెస్ వికారాబాద్ జిల్లావారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ప్రధాన కార్యదర్శి నాగవర్ధన్ ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఒకేసారి పదుల సంఖ్యలో మరణించడం చాలా బాధాకరమని మరెప్పుడూ భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పరిస్థితులు రాకూడదని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూన్నామన్నారు, తెలంగాణ రాష్ట్రం వచ్చాక పదేళ్ల కాలంలో రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని జిల్లాల్లో మార్పులు జరిగాయని ముఖ్యంగా రోడ్లు కనీసం మన వికారాబాద్ జిల్లాలో మారకపోవడం అనేది చాలా బాధాకరమైన విషయం ఇక్కడి ప్రాంతంలో ఉన్నటువంటి ఎమ్మెల్యేల మాజీ మంత్రుల ఎంపీల చేతకానితనానికి నిదర్శనం అని చెప్పుకోక చెప్పొచ్చు ఇది జిల్లా ప్రజానీకానికి ఈ సమాజానికి ప్రతి ఒక్కరికి అర్థమవుతుందని ఒక జాతీయ రహదారి ఒక చిన్న పల్లెటూరు ప్రాంతం కు వెళ్లే సింగల్ రోడ్డు మాదిరిగా ఉంది రోజు ఎన్నో ప్రమాదాలు జరుగుతా ఉన్నాయని గతంలో వీరి చేతగానితనానికి ప్రజలు విసిగిపోయి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చారు అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల లోనే అంతకుముందు ఈ రోడ్డుకు ఆటంకాలు ఎవరు చేస్తున్నారు ఎవరు కేసులు వేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వికారాబాద్ ఎమ్మెల్యే స్పీకర్ గడ్డం ప్రసాద్, పరిగి ఎమ్మెల్యే వికా రాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టి రామ్మోహన్ రెడ్డి, ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని గతంలోనే పసిగట్టి ముఖ్యంగా ఆయన ఎన్నో పోరాటాలు కూడా చేశారన్నారు, దీనికోసం ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రత్యేకంగా ముఖ్యమంత్రితో స్పీకర్



ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఎవరైతే చెట్లు నరకొద్దని కేసులు వేశారు వారిని సంప్రదించి పిలిపించుకొని ఏదో ఒక విధంగా సమస్యను పరిష్కరించి కేసులు వెనక్కి తీసుకునే విధంగా ప్రయత్నించి ఈరోజు ఒక కొలికి తీసుకొచ్చారు రోడ్డు ప్రారంభమనేది పనులు ప్రారంభించారు ఒకసారి ఆలోచన చేయండి ప్రజలారా గత పది సంవత్సరాలలో చేయలేని పనులు రెండు సంవత్సరాలలో సమస్యలు పరిష్కరించి అనునిత్యం ముఖ్యమంత్రి గారికి తెలియజేస్తూ రోడ్డు పనులు శరవేగంగా జరగాలని కాంట్రాక్టర్లు కూడా పిలిచి మాట్లాడి ప్రారంభిస్తున్నారు. మొన్ననే ప్రత్యేకంగా నిధులు కూడా విడుదల చేయడం జరిగింది గత పాలకుల వల్ల ఎన్నో కష్టాలు ఉన్నప్పటికీ ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న ప్రభుత్వాన్ని నడిపిస్తూ అభివృద్ధిపై దృష్టి పెడుతున్నారు మన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి స్పీకర్ గడ్డం ప్రసాద్ ఈ గత పాలకుల నాయకులు కనీసం ప్రమాదం జరిగిన సంఘటనలు వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేయకుండా ప్రమాదమే ఆసరాగా తీసుకొని ఈరోజు రాజకీయ విమర్శలు చేస్తూ చిల్లర రాజకీయ వేషాలు వేయడం అనేది సరైన పద్ధతి కాదన్నారు.

# ఆరోగ్యకరమైన సమాజం కోసం పార్కులు కావాలి



**కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి**

**హయత్ నగర్, నవంబర్ 03 (జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని సూర్య నగర్ కాలనీలో పార్క్ అభివృద్ధి పనులలో భాగంగా నూతన బోరు పాయింటును స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలోని ప్రజల ఆరోగ్యకరమైన వాతావరణం కోసం పార్క్ అభివృద్ధి అత్యంత అవసరమని వారు అన్నారు. పచ్చదనం పెంపుదలతో పాటు పిల్లలు ఆడుకునే సదుపాయాలు, పెద్ద వారికి విశ్రాంతి స్థలాలు, వాకింగ్ ట్రాక్, కూర్చునే బెంచీలు, లైటింగ్ వంటి సౌకర్యాలతో ఈ పార్క్‌ను ఆధునికంగా తీర్చిదిద్దుతామని వారు తెలిపారు. కాలనీలో తాగు నీరు, డ్రైనేజ్, సీసీ రోడ్డు నిర్మాణం వంటి సమస్యలను ప్రజల అభ్యర్థనలను కూడా త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వారు తెలియజేశారు. హయత్ నగర్ డివిజన్‌ను ఆదర్శంగా మలచే దిశగా కృషి కొనసాగుతుందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎర్రవెలి సత్యనారాయణ, సూర్య నగర్ కాలనీ ఈస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఐతగోని యాదగిరి గౌడ్, జనరల్ సెక్రెటరీ యాదగిరి రెడ్డి, సభ్యులు యాదగిరి చారి ,దశరథ రెడ్డి, రాజా వర్ధన్ రెడ్డి, దశమంతరావు, అమృతా రెడ్డి, సుధాకర్ రెడ్డి, కాలనీవాసులు, పాల్గొన్నారు.

# యువతలో ప్రజలకు సేవచేసే భావన ఉండాలి

- **యువ ఉత్సవ్‌లో ఎస్కీ డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వర్ రావు**

**ఖైరతాబాద్, నవంబర్ 03 (జనం సాక్షి) :** యువ్ ఉత్సవ్ ఒక వేడుక కాదని, ఇది ప్రతిభను ప్రదర్శించే, ఆలోచనలను పంచుకునే వేదికగా భావించాలని అసోసియేషన్ ఆఫ్ మేనేజిమెంట్ డెవలప్మెంట్ ఇనిస్టిట్యూషన్స్ ఇన్ సౌత్ ఆసియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి.రామకృష్ణ అన్నారు. గచ్చిబౌలి లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా స్కూల్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్ ఏర్పాటు చేసిన రెండు రోజుల యువ ఉత్సవ్ ను కాలేజ్ డైరెక్టర్ డా.జి.రామేశ్వర్ రావుతో కలిసి రామకృష్ణ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. సోమ, మంగళ వారాల్లో జరిగే ఈ ఉత్సవానికి వివిధ కాలేజీలనుండి సుమారు మూడు వందల మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ తాను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా పనిచేస్తుస్తున్న సంస్థ సార్క్ దేశాలైన ఆఫ్ఘనిస్తాన్, బాంగ్లాదేశ్, భూటాన్, ఇండియా మాల్దీవ్స్, నేపాల్, పాకిస్తాన్, శ్రీలంక దేశాల పరిధులకు సంబంధించిందని, బిజినెస్ స్కూల్స్, వ్యాపార నాయకులు, పాలసీ మేకర్స్ మధ్య భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ మేనేజ్‌మెంట్ విద్యా నాణ్యతను పెంపొందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నందున అన్ని దేశాల్లోని యువతను తాను చూశానని, సార్క్ దేశాల్లోని యువతకు భారతదేశ యువతకు చాలా వ్యత్యాసం ఉందన్నారు. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ అఫ్ ఇండియా డైరెక్టర్ డా.జి.రామేశ్వర్ రావు



మాట్లాడుతూ యువత మేధస్సుకు పనికల్పిస్తే మహా అద్భుతమైన ఆవిష్కరణలకు చోటు దొరుకుందన్నారు. నిజాయితీని కోల్పోకుండా నిబద్ధతతో పనిచేయడం యువత నేర్చుకోవాలన్నారు. యువ ఉత్సవ్ ప్రాధాన్యతను కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే.అశోక్ వివరించారు. ఈ సమావేశంలో అధికారులు ఎస్.లక్ష్మి కాంత రావు, డా.పి.రాజారావు, వివిధ హెడ్స్ ఆఫ్ ది డిపార్టుమెంట్స్, కాలేజ్ స్టాఫ్ అలిగ రాజు, డా.సింధు, డా.రాజేశ్వరి, ఛాయా పద్మ కుమారి, దాసరి మురళి, రమావత్ కిషన్, రఘువీరా రెడ్డి పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటు వేయండి



**హైదరాబాద్ (జనంసాక్షి) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా ప్రచారం జరుగుతున్న సమయంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటా క్యాంపెయిన్ చేస్తున్నారు. అందులో భాగంగా మాజీ హోం మంత్రి మొహ్మద్ అలీని కూడా మర్యాదపూర్వకంగా కలిసి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, మహ్మద్ అలీ ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సూరారంకు చెందిన సభ్యులు, సంజీవ్ కుమార్ పాల్గొన్నారు.

# 13 గుంటల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్న రెవిన్యూ అధికారులు






**ఇబ్రహీంపట్నం, నవంబర్ 03 (జనంసాక్షి):** హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆకులమైలరం గ్రామ పరిధిలో గల మీరు ఖాన్ పెట్ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 331, ఇంకా పంజాగూడా సర్వేనెంబర్ 6 భూముల మధ్యగల గ్యాబ్ ల్యాండ్ ను పలు దఫాలుగా మండల సర్వేయర్,డిఐ లు సర్వేలు చేసి 13 గుంటల ప్రభుత్వ భూమిగా నిర్ధారించారు.అనంతరం కందుకూరు మండల రెవెన్యూ అధికారులను ఆ ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాల్సిందిగా ఆర్డిఓ జగదీశ్వర్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.ఈ నేపథ్యంలో సోమవారం రెవెన్యూ అధికారులు చుట్టుపక్కల భూ యజమానుల సమక్షంలో భారీ పోలీసుల బందోబస్తు మధ్య 13 గుంటల మిగులు భూమి హద్దులను నిర్ణయించి, కడీలను పాతించి, పెన్సింగ్ ఏర్పాటు చేశారు.ఈ 13 గుంటల భూమి ప్రభుత్వానికి చెందినట్లుగా గుర్తించే బోర్డును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రెవిన్యూ ఇన్స్పెక్టర్ యాదగిరి మాట్లాడుతూ..... రైతులు,భూ యజమానులు అందరూ తమ పట్టా పాస్ బుక్కుల్లో ఎంత భూమి ఉంటే అంత భూమి వాళ్ళ పరిధిలోకి వస్తుందని, అదేవిధంగా గ్యాప్ లాండ్లను ప్రభుత్వ భూమిని కబ్జా చేయాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఆర్డిఓ, కందుకూరు మండల ఎమ్మార్వో ఆదేశాల ప్రకారం తాము బోర్డును ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ.రాజు, హైదరాబాద్ గ్రీన్ పార్మసిటీ పోలీస్ స్టేషన్ సీఐ బొల్లం సత్యనారాయణ,ఎస్ఐ సైదులు, స్పెషల్ పోలీస్ ఫోర్స్, మండల సర్వేయర్ సాయికాంత్,జిపిఓ అధికారి నాగరాజు పాల్గొన్నారు.

# తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన

## ధర్మసామాజ్ పార్టీ నాయకులు

**జిల్లేడు చౌదరి గూడ (జనంసాక్షి):** బీసీల మద్దతుగా 42శాతం రిజర్వేషన్ సాధన సమితి ధర్మసామాజ్ పార్టీ నాయకులు జిల్లేడు చౌదరి గూడ మండల తహసీల్దార్ కు వినతి పత్రం అందించారు. ధర్మసామాజ్ పార్టీ జేఏసీ రాష్ట్ర నాయకుడు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్లో ప్రకటించిన 42%బీసీ రిజర్వేషన్ అమలుకొరకు రాష్ట్రపతి ఆమోదం పొందెల కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి




ఈ శితకాల సమావేశం లో 9వ షెడ్యూల్ లో చేర్పించాలని అన్నారు. రాష్ట్ర బీసీ ప్రజలకు బావుమానంగా ఇవ్వాలని కోరారు. బీసీలను అంత గుర్తించి వారికీ వచ్చే నిధులవాటా వారికీ కల్పించి వారిని ఆర్థికంగా బలపర్చాలని పేర్కొన్నారు. తహసీల్దార్ అందుబాటులో లేనందున జూనియర్ ఆస్టెంట్ సౌజన్య కు వినతి పత్రం అందించారు. వారు వెంటనే పై అధికారులకు పంపించామని తెలిపారు. ఈ కార్యక్ర మం బీసీ సేన అధ్యక్షుడు చెన్నయ్య. ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షుడు గిరి. దామోదర్. రాజు. శ్రీను. కృష్ణయ్య. తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాక్టరీలు, కాటన్ మిల్లు వల్ల పర్యావరణానికి ముప్పు

- **పలు పరిశ్రమలపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆఫ్ తెలంగాణలో ఫిర్యాదు చేసిన**
- **గ్రీన్ అండ్ బ్లూ సొసైటీ అధ్యక్షుడు తుంపల్లి వెంకట్ రెడ్డి**

**పెద్దేముల్, నవంబర్ 03(జనంసాక్షి):** పెద్దేముల్ మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఉన్న ఫ్యాక్టరీలు కాటన్ మిల్ వల్ల పర్యావరణం ముప్పు వాటిల్లుతుందని పరిశ్రమలపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆఫ్ తెలంగాణలో ఫిర్యాదు చేసిన గ్రీన్ అండ్ బ్లూ సొసైటీ అధ్యక్షుడు తుంపల్లి వెంకట్ రెడ్డి. ఈ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ, పెద్దేముల్ మండలం లోని నర్సాపూర్, ఆత్కూర్, మారేపల్లి గ్రామాల పరిసర ప్రాంతాలలో జరుగుతున్న మైనింగ్, గ్రావెల్ తవ్వకాలు, బెంటోనైట్ పరిశ్రమల వల్ల గాలి, నీటి, ధ్వని కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడి ప్రజలు అనారోగ్యం పాలై చనిపోతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా మండల పరిధిలోని మారేపల్లి గేటు సమీపంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం కొనసాగుతుందని ఆ విద్యాలయం చుట్టూ ప్రక్కల ఉన్న కాటన్ మిల్లులు, బెంటోనైట్ మైనింగ్ తవ్వకాల వల్ల గాలి, నీటి, ధ్వని కాలుష్యం ఏర్పడుతుందని ఫిర్యాదు కంప్లెంట్ నెంబర్ 17605 ద్వారా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆఫ్ తెలంగాణకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. అదే విధంగా పెద్దేముల్ మండల పరిధిలోని నర్సాపూర్ గ్రామంలో కొనసాగుతున్న బెంటోనైట్ ఇండస్ట్రీ వల్ల గాలి, నీటి, ధ్వని కాలుష్యం ఏర్పడుతుందని ఫిర్యాదు కంప్లెంట్ నెంబర్ 18830 ద్వారా, మండల పరిధిలోని అడికిచెర్ల, నాగులపల్లి గ్రామాల పరిసర ప్రాంతాల్లో అధిక పేలుడు (బ్లాస్టింగ్)లతో గ్రావెల్, ఎర్ర మట్టి తవ్వకాలు, ఇతర తవ్వకాలతో చుట్టు ప్రక్కల ఉన్న అడవి ప్రాంతంలో నివసిస్తున్న వన్య ప్రాణులకు, ఆయా గ్రామాల ప్రజలకు హాని కలుగుతుందని ఫిర్యాదు కంప్లెంట్ నెంబర్ 18829 ద్వారా పొల్యూషన్ కంట్రో ల్ బోర్డ్ ఆఫ్ తెలంగాణకు లిఖిత పూర్వక ంగా ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నా రు. ఫిర్యాదు చేసిన క్రమంలో సంబంధిత పరిశ్రమల యజమానులకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆఫ్ తెలంగాణ వారి తరపున గత నెల 29/10/2025 నాడు నోటీసులు కూడా సంబంధిత అధికారులు ఇచ్చారని పేర్కొన్నారు. వీటిపై విచారణ జరిపి రంగారెడ్డి ప్రాంతీయ అధికారి (ఆర్వో రంగారెడ్డి) పరిధిలోని అన్ని కేసులు పరిష్కరించబడే స్థితిలో ఉన్నట్లు అధికారికంగా నమోదు కూడా అయిందని అన్నారు.



ముఖ్యంగా ఏ పరిశ్రమలు అయినా ప్రభుత్వ పాఠశాలలకు సుమారు 2 కిలోమీటర్ల దూరంలో ఉండాలనే నిబంధన ఉంటుందని అన్నారు. అభివృద్ధిని అడ్డుకోవడం తమ ఉద్దేశ్యం కాదని, పర్యావరణం, ప్రజల ఆరోగ్యం, విద్యార్థులు, వన్య ప్రాణుల రక్షణ కోసం చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని తుంపల్లి వెంకట్ రెడ్డి అన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ముస్లిం మైనారిటీల అఖండ మద్దతు



**రాజేంద్రనగర్, నవంబర్ 3 (జనంసాక్షి):** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్‌కు ముస్లిం మైనారిటీలు విస్తృత మద్దతు ఉందని మణికొండ టిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఈ పరిస్థితిని తట్టుకోలేక కాంగ్రెస్, ఎంఐఎం మధ్య విభేదాలు పెరిగినట్లు తెలుస్తోందని, స్థానిక మహిళలు "సీతమ్మ అగ్నిపరీక్షలో గెలిచినట్లే, ఎన్నికల అగ్నిపరీక్షలో గెలుపొందేది సునితమ్మే" అని వారు జోష్యం చెప్పారు. ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు నవంబర్ 11 ఎన్నికల కోసం ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటు కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. సీతారం ధూళిపాళ ఆధ్వర్యంలో జిశాన్, రమేష్, సంగం శ్రీకాంత్, గుట్టమీది నరేందర్, షేక్ అరీఫ్, మల్లికార్జున్ సమన్వయంతో ప్రచారాన్ని విజయవంతం చేశారు.

# బీసీ బిల్లుకు కేంద్రంలో అడ్డు

**రాష్ట్రంలో ముసలి కన్నీరు కారుస్తున్న బిజెపి**
**సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య**

**హయత్ నగర్, నవంబర్03 (జనంసాక్షి):** హయత్ నగర్‌లోని సిఐటియు ఆఫీసులో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సర్కిల్ కమిటీ సమావేశం చింతపల్లి కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, కార్యదర్శివర్గ సభ్యులు ఎం చంద్రమోహన్ లు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దొంగ నాటకాలు ఆడుతుందని వారు అన్నారు. కేంద్రం లో బీసీ బిల్లుకు అడ్డుగా ఉండి, రాష్ట్రానికి వచ్చిన తర్వాత బిజెపి పార్టీ బీసీ బిల్లు కావాలని ముసలి కన్నీరు కారుస్తుందని వారు ఎద్దేవా చేశారు. తక్షణమే బిజెపి బీసీ బిల్లుకు ఆమోదం పొందే విధంగా చర్య తీసుకోవాలి, లేనిచో బిజెపిలో ఉన్న బీసీ నాయకులు అందరూ బిజెపికి రాజీనామా




చేసి బీసీ ఉద్యమాన్ని సపోర్ట్ చేసి పోరాటాలు నిర్వహించాలని వారు తెలిపారు. పార్లమెంటులో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును ఆమోదించి, తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు తోడ్పడాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం హయత్ నగర్ సర్కిల్ కార్యదర్శి కీసర నర్సిరెడ్డి, సభ్యులు ముషం నరహరి, తిరుమల సంధ్య, జక్కిడి అనిల్‌రెడ్డి, చెన్నారపు మల్లేశం, బిట్లు మూర్తి, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే నిరుపేదలందరికీ సొంతింటి కల నెరవేరుతుంది

- **ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్**

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 03 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభు త్వంలోనే నిరుపేదలందరికీ సొంతింటి కల నెరవేరుతుం దని మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ అన్నారు. తులే కాలన్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లబ్ధిదా రులకు మంజూరైన ప్రొసీడింగులు రమేష్ అందజేశారు. అనంతరం రమేష్ మాట్లాడారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి రంగా రెడ్డి సహకారంతో గ్రామంలో మొదటి విడతలో 37 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవ్వగా అందులో భాగంగానే మరో ముగ్గురికి ఇందిరమ్మ ఇంట్లో మంజూరయ్యాయని చెప్పారు. గ్రామంలో ఇంకనూ 100 నుంచి 150 ఇళ్లు అవసరం ఉన్నాయని ఎమ్మెల్యే సహకారంతో విడుదలవా రీగా అర్హులందరికీ మంజూరు చేయించే బాధ్యతను కాంగ్రె స్ పార్టీ తీసుకుంటుందన్నారు.



నిరుపేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలను అర్హులైన వారంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సత్తు శశాంక్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కృష్ణ మహేందర్ పాండు పాల్గొన్నారు.

# సాంప్రదాయానికి ప్రతీక సదర్ ఉత్సవాలు


- **ఎంపీ. ఈటెల రాజేందర్**
- **జగద్గిరిగుట్టలో సదర్ ఉత్సవాలు**

**కుత్బుల్లాపూర్ నవంబర్ 3 (జనంసాక్షి):** సాంప్రదాయానికి ప్రతీకగా యాదవులు నిర్వహించే సదర్ ఉత్సవాలు నిలుస్తాయని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ అన్నారు. ఆదివారం సాయంత్రం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్ వద్ సదర్ కమిటీ చైర్మన్ జె.కె. శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో 16వ సంవత్సర సదర్ సమేళన మహో త్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఆయన తోపాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీ. అంజన్ కుమార్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు, అఖిల భారత యాదవ మహా సభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మణ్ యాదవ్, అఖిల భారత యాదవ్ మహా సభ రాష్ట్ర యూత్ అధ్యక్షులు గోర్ల యశ్వంత్ యాదవ్, మేడ్చల్ మల్కాజ్గిరి(అర్బన్)జిల్లా ఇంచార్జ్ అధ్యక్షులు డాక్టర్. ఎస్. మల్లారెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ చట్టసభలలో యాదవుల సత్తా చాటాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. యాదవ కులస్తులను ఒక వేదిక పైకి చేర్చిన ఉత్సవ కమిటీ చైర్మన్ శేఖర్ యాదవ్, కమిటీ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం దున్నపోతుల విన్యాసాలను తిలకించారు. పలు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి, సినీనటి కరాటే కల్యాణి యాదవ్, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్, మాజీ కార్పొరేటర్ బట్ట పా లకృష్ణ, స్థానిక సదర్ కమిటీ వైస్ చైర్మన్ అంజలి యాదవ్, అధ్యక్షులు గండి జగదీష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సాధుయాదవ్, ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్, సభ్యులు తిరుపతి యాదవ్, నాగరాజు యాదవ్, బాలరాజు యాదవ్, శ్రీకాంత్ యాదవ్ , సాయికృష్ణ యాదవ్, గండి రాజుయాదవ్, పి. సమ్మయ్య యాదవ్ స్థానిక యాదవ, కురుమ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.



## మాజీ మంత్రి హరీష్ రావు ను పరామర్శించిన మాజీ ఎంపీపీ సీఎల్

**తలకొండపల్లి నవంబర్ 03 (జనంసాక్షి):** సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు ఇటీవల పరమపదించారు. ఈ నేపథ్యంలో పలువురు ప్రముఖులు హరీష్ రావును పరామర్శిస్తూ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నారు. హైదరాబాద్ కోకాపేటలో క్రిస్ విల్లాలోని వారి నివాసంలో హరీష్ రావు, ను మాజీ సర్పంచులు జోలం వెంకటయ్య యాదవ్, గుండ్రాతి లింగం గౌడ్, కంచె రమేష్, లతో కలిసి సోమవారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తలకొండపల్లి మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు. అనంతరం సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిఎల్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. సత్యనారాయణ రావు మృతి పట్ల చింతిస్తు న్నామని, వారి మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## ప్రభుత్వ హాస్పిటల్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం




**కొడంగల్ ,నవంబర్ 03 (జనంసాక్షి) :** కొడంగల్ ప్రభుత్వ సివిల్ ఆస్పత్రిలో నేడు 4వ తేదీన శంకర కంటి ఆసుపత్రి నానక్ రామ్ గూడా ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ హైదరాబాద్ వారి సహకారంతో జిల్లా అందత్వ నివారణ సంస్థ మరియు డిఆర్డిఏ, సెర్ప్, డిఎంహెచ్ఓ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం కార్యక్రమానికి కొడంగల్ మండల కేంద్రం లోని వివిధ గ్రామాల ప్రజలను కార్యక్రమానికి తరలించడానికి గ్రామంలోని వివోఏలు డప్పు చాటింపు వేసి పెద్ద ఎత్తున జనాలను తరలించాలని కొడంగల్ ఏపిఎం గోపాల్ తెలిపారు.

## మల్కాజిగిరి రిజిస్ట్రేషన్ కార్యాలయానికి ఇద్దరు జూనియర్ అసిస్టెంట్‌లు





**మల్కాజిగిరి, నవంబర్ 3 (జనంసాక్షి):** మల్కాజిగిరి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాల యంలో ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు బదిలీ అయ్యారు. రిజిస్ట్రేషన్ కార్యాల యంలో జూనియర్ అసిస్టెంట్ లు గా డిప్యూటేషన్ పై విధులు నిర్వహిస్తున్న నరేందర్, వినోద్ గ్రూప్ 2 పరీక్షకు ప్రిపేర్ కావడంతో వారికి అందులో ఉద్యోగం వచ్చింది. దీంతో నరేందర్ కు వరంగల్ జిల్లాలో పోస్టింగ్ లభించింది. వినోద్ కు రాష్ట్ర సచివాలయంలో ఉద్యోగం రావడంతో వారు ఇరువురు వెళ్లిపోయారు. వీరి స్థానంలో షామీర్ పేట్ సబ్ రిజిస్టర్ కార్యాల యంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న సంపత్ శాండీ జోషి, కూకట్ పల్లి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సాయి తేజ లను ఉన్నతాధికారులు డిప్యూటేషన్ పై మల్కాజిగిరి రిజిస్ట్రేషన్ కార్యాలయానికి బదిలీ చేశారు. తమ విధులని సక్రమంగా, నిబద్ధతతో చేయటమే కాకుండా ప్రభుత్వానికి మరియు సబ్ రిజిస్ట్రార్కి ఎటువంటి చెడ్డ పేరు రాకుం డా తమావిధులు నిర్వహిస్తామని వారు తెలిపారు.

## తాజా టిఫిన్ సెంటర్‌లో ఈగలు...!

### పట్టించుకోని ఫుడ్ సేఫ్టీ అధికారులు...?



**మహేశ్వరం,నవంబర్3(జనంసాక్షి):** తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో రోజు రోజుకు హోటళ్లు పుట్టగొడుగుల విచ్చలవిడిగా వెలుస్తున్నాయి. తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని తాజా టిఫిన్ సెంటర్,పిస్తా హౌస్,ఏవీఎమ్,ఉడిపి హోటల్,చిల్ ఔట్ బార్ తో పాటు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు,పలు హోటళ్లల్లో కుళ్లిపోయిన కూరగాయలను వండుతున్నారు. ఈగలు,దోమలు,బొద్దింకలు వాలిన కూరగాయలను వంటకాలలో వాడుతున్నారని పలువురు భోజన ప్రియులు ఆరోపిస్తున్నారు. హోటళ్లల్లో పరిశుభ్రత పాటించడం లేదంటున్నారు.మరో ప్రక్క మటన్ బిర్యానీలో చనిపోయిన గొర్రెల,మేకల మాంసంతో మటన్ బిర్యానీని వండుతున్నారం టున్నారు.సోమవారం రావిర్యాల గ్రామానికి చెందిన పార్లకుర్ల వెంకటేష్ తాజా టిఫిన్ సెంటర్ లో భోజనం చేసే సమయంలో సాంబార్,సేమియా లో ఈగ వచ్చింది.సాంబార్ లో ఈగ పడిందాన్ని తాజా టిఫిన్ సెంటర్ నిర్వాహకులను నిలదీస్తే కస్టమర్లపై ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్నారు.తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న హోటళ్ల వైపు ఫుడ్ సేఫ్టీ అధికారులు కన్నెత్తి చూడటం లేదంటున్నారు.ఇప్పటికైనా ఫుడ్ సేఫ్టీ అధికారులు తుక్కుగూడ మున్సిపాలిటీలో ఉన్న హోటళ్ల వైపు చూడాలని భోజన ప్రియులు పేర్కొంటున్నారు.

## మియాపూర్ డివిజన్ పరిధిలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

### కార్పొరేటర్ ఉప్పలపాటి



**శేరిలింగంపల్లి, నవంబర్ 03 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పరిధిలోని సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి తర వంతు కృషిని అందిస్తానని డివిజన్ కార్పొరేటర్ ఉప్పల పాటి శ్రీకాంత్ పేర్కొన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని టిజిఎస్పిడిసిఎల్ సబ్ స్టేషన్‌లో సోమవారం నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల సదస్సులో టిజిఎస్పిడిసిఎల్ ఎస్ఇ రవికుమార్, డిఈ జనప్రియ, ఏడిఈ హరికృష్ణ తదితరులతో కలిసి మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యుత్ సమస్యలపై సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ... మియాపూర్ డివిజన్ పరిధిలోని మదినాగూడ సబ్ స్టేషన్ పరిధిలో లోనిర్వహించిన విద్యుత్ వినియోగదారుల సదస్సులో ఎస్ఇ రవికుమార్, డిఈ జనప్రియ, ఏడిఈ హరికృష్ణ, సంబంధిత విద్యుత్ అధికారులతో కలసి విద్యుత్ వినియోగ దారుల సదస్సులో పాల్గొనడం జరిగిదని శ్రీకాంత్ తెలియజేశారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో విద్యుత్ సరఫరా, కొత్త లైన్ ల ఏర్పాటు, కొత్తగా నిర్మించాల్సిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. వివిధ కాలనీలలోని ఆయా ప్రాంతాలలో దెబ్బతిన్న, విరిగిన విద్యుత్ స్తంభాలను మార్చాల్సిన అవసరం ఉందని, ఇదే విషయాన్ని సమావేశంలో అధికారులకు సూచించడం జరిగిందని కార్పొరేటర్ వివరించారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని, నిర్దిష్టమైన సమాచారాన్ని తనకు అందించగలిగితే వీలైనంత త్వరగా సమస్య పరిష్కారానికి ముందుంటానని కార్పొరేటర్ ఉప్పలపాటి భరోసాని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిజిఎస్పిడిసిఎల్ విభాగంసం అధికారులు, ఏఇలు రవిచంద్ర, శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 15న వికారాబాద్ జిల్లా కోర్టులో ప్రత్యేక లోక్ అదాలత్

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి




**వికారాబాద్ నవంబర్ 3, (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా కోర్ట్ ఆవరణలో మీడియా సమావేశ్యం లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సున్నం శ్రీనివాస్ మాట్లాడుతూ తెలం గాణ ఉన్నత న్యాయస్థానం వారి ఆదేశానుసారం ప్రత్యేక లోకదాలత్ నిర్వహిం చడం జరుగుతున్నాదని వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా గల నాలుగు నియోజక వర్గాలలో గల వికారాబాద్, పరిగి, తాండూర్, కొడంగల్ కోర్ట్ లలో ఈనెల 15 వా తేదీన నిర్వహిస్తున్నాము ఇందులో రాజి పడదగ్గ కేసులు రాజి పడవచ్చు. ఇందులో ముక్యంగా కుటుంబ తాగదలా కేసులు భార్య భర్తల కేసులు చెక్ బౌన్స్ కేసులు రజిపడదగ్గ భూముల కేసులు ఇట్లాంటి వాణ్ణి కేసులు కోర్ట్ లో చాలారోజులుగా పెండింగ్ లో ఉండకుండా రాజి పడాలనుకున్న వాళ్ళు కోర్ట్ లో రాజి పడవచ్చు, అదేవిదంగా మధ్యవర్తిత్వం అనేవిధానము కూడా కోర్ట్ లో ఏర్పాటు చెయ్యడము జరిగింది, మీడియేషన్. సెంటర్ కూడా జిల్లా కోర్ట్ లో ఏర్పాటు చెయ్యడము జరిగినది ఈ మీడియటర్స్ కి తెలంగాణ ఉన్నత న్యాయస్థానము ట్రైనింగ్ కూడా ఇచ్చారు . ఒక కేసులో ఇద్దరి మధ్యలో రాజి కుదిరే విదంగా ఇద్దరికీ తప్పు ఒప్పులు చూయిస్తూ రెండు పార్టీలు రజిపడేలా కృషి చేస్తారు అన్నారు. ఇందులో రాజిపడిన ట్లు అయినట్లు అయితే ఇద్దరు గేలిచినట్లు, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ద్వారా ఎవరైతే పేదవారు ఉండి కేసులకి ఖర్చు పెట్టుకునే స్తోమత లేక న్యాయవాదిని పెట్టుకోలేరో అట్లాంటి వారికి జిల్లా న్యాయసేవ ద్వారా ఉచితంగా న్యాయవాదీని ఏర్పాటు చేస్తారు అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సున్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు . ఈకార్యక్రమంలో. జిల్లా న్యాయసేవ అధికార సంస్థ సెక్రెటరి మరియు సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు పాలుగోన్నారు.

## మణికొండలో డ్రైనేజీ సమస్యపై నరేందర్ తక్షణ స్పందన



**మణికొండ నవంబర్ 3 (జనంసాక్షి):** మణికొండ మున్సిపాలిటీ హనుమాన్ నగర్ పంచవటి కాలనీ మెయిన్ రోడ్డులో డ్రైనేజీ లైన్ జామ్ కావడంతో మురుగు నీరు రోడ్డుపైకి వస్తూ ప్రజలకు ఇబ్బందిగా మారింది. ఈ విషయం స్థానికులు మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ దృష్టికి తీసుకురాగానే ఆయన వెంటనే స్థలాన్ని పరిశీలించి, మున్సిపల్ సిబ్బందిని పిలిపించి డ్రైనేజీ లైన్‌ను తక్షణమే రిపేర్ చేయాలని ఆదేశి ంచారు. కాలనీవాసులతో మాట్లాడి సమస్య త్వరగా పరిష్కరించేలా సూచనలు ఇచ్చా రు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిల ర్లు లక్ష్మీనారాయణ, పురుషోత్తం, మాజీ కోఆప్షన్ సభ్యుడు అహ్మద్ షా ఖాన్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

## హోటళ్లలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### తుక్కుగూడ మున్సిపాలిటీ కమిషనర్ వాణి



**మహేశ్వరం, నవంబర్3 (జనంసాక్షి):** హోటళ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తుక్కుగూడ మున్సిపాలిటీ కమిషనర్ వాణి హోటళ్ల యజమానులకు సూచించారు.సోమవారం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న హోటళ్లను ఆకస్మిక తనిఖీ చేశారు.పిస్తా హౌస్ కు 10 వేల రూపాయలు ,తాజా టిఫిన్ సెంటర్ కు10 వేల రూపాయలు చొప్పున జరిమానా వేశారు. ఈ సందర్భంగా కమిషనర్ వాణి మాట్లాడుతూ... వినియోగదారులకు నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలను అందించాలన్నారు.హోటల్స్ నుండి వచ్చే వ్యర్థాలను పురపాలక సంఘం ఆటోలకు అందించాలన్నారు.సింగల్ యూస్ ప్లాస్టిక్ వాడితే పురపాలక చట్టం 2019 ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ మల్లేష్ పాల్గొన్నారు.

## కబ్జాలపై బిఆర్ఎస్ నిరసన హాస్యాస్పదంగా ఉంది

### సిపిఐ జాతీయ నాయకులు యూసుఫ్

**కుత్బుల్లాపూర్ నవంబర్ 3 (జనంసాక్షి) :** ప్రభుత్వ భూముల కబ్జా పై ఆదివారం టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు నిరసన చేపట్టడం హాస్యస్పదంగా ఉందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు ఎండి యూసఫ్ అన్నారు. సోమవారం షాపూర్ నగర్ లోని ఏఐటీయూసీ కార్యాలయంలో సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, మండల కార్యదర్శి స్వామి లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు భూకబ్జాలకు వ్యతిరేకంగా చేసిన ధర్నాను ఆహ్వానిస్తున్నామని కానీ చిత్తశుద్ధి లేకుండా కేవలం ప్రజాదారణ కోసం ధర్నాలు చేపట్టడం సమంజసం కాదన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలోనే కబ్జాలు ఎక్కువగా జరిగాయని ఆరోపించారు. గాజులరామారం డివిజన్ పరిధిలోని పరికి చెరువు స్థలాన్ని, జగద్గిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ భూములను, చింతలచెరువు, ఎస్ఎఫ్‌సి భూములను రక్షిస్తామని చెప్పిన రంగనాథ్ ఇప్పటివరకు తీసుకున్న చర్యలు ఏమీ లేవని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జనవాసుల మధ్య వైన్ షాప్ ఏర్పాటు

- ఒకే కాలనీలో రెండు వైన్ షాప్
- ధర్నా నిర్వహించిన కాలనీ మహిళలు



**కాప్రా, నవంబర్ 3 (జనంసాక్షి) :** వైన్ షాపును ఏర్పాటుకు వ్యతిరేకంగా మహిళలు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. నాగారం మున్సిపల్ పరిధిలోని సత్యనారాయణ కాలనీలో నూతన వైన్ షాప్ ఏర్పాటు చేస్తుండగా సోమవారం సత్యనారాయణ కాలనీ మహిళలు,బిజెపి నాయకుల తో కలిసి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలోనే ఆల్రెడీ ఒక వైన్ షాప్ ఉందని మరో వైన్ షాపు ఏర్పాటు చేయడం అన్నారు. పక్కనే పాఠశాల,ఆసుపత్రి,గుడి ఉన్నాయని ప్రతి శుక్రవారం మార్కెట్ ఏర్పాటు చేస్తారని మహిళలకు అనేక ఇబ్బందులు ఏర్పాటు చేయాలని తక్షణమే వైన్ షాప్ ఏర్పాట్లు విరమించుకోవాలని పెద్ద పెద్ద ఎత్తున నినాదాలు చేసి నాగారం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. వైన్ షాప్ తొలగించాలని ఎక్సైజ్ సూపర్డెంట్ కు మేడ్చల్ జిల్లా జిల్లా కలెక్టర్ వినతి పత్రం అందజేశామన్నారు.ఈ అక్రమ నిర్మాణం ఇలానే కొనసాగితే రేపటి నుంచి అక్కడ టెంట్ వేసుకొని ధర్నా పెద్ద ఎత్తున నిర్వహిస్తామని సుమారు 400 కుటుంబాలు సత్యనారాయణ కాలనీలో ప్రతి ఒక్కరు ఇక్కడే కూర్చుంటామని మహిళలు తెలపడం జరిగింది అదేవిధంగా మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో ఈ అక్రమ వైన్స్ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కంటెస్టెంట్ బిజెపి ఎమ్మెల్యే కాండేట్ సుదర్శన్ రెడ్డి నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రా రెడ్డి మరియు మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, బిజెపి అధ్యక్షులు కొండబోయిన నాగరాజు గారు మరియు సత్యనారాయణ కాలనీ ప్రెసిడెంట్ మధుసూదన్ రెడ్డి, అన్నం రాజు శ్రీనివాస్,నాగరాజు, రెడ్యా నాయక్, కరుణాకర్ రెడ్డి, పుండరీకం, నరేష్, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ ఏళ్ల పాటు పెండింగ్ ఎందుకు...?

- ప్రజల ప్రాణాలకే విలువ లేదా...?
- ఇది రాజకీయ నాయకుల నిర్లక్ష్యంతో జరిగిన ప్రాణ నష్టం
- 48 గంటల్లో రోడ్డు విస్తరణ యాక్షన్ ప్లాన్‌ను ప్రకటించాలి
- బాధిత కుటుంబాలకు తక్షణం రూ.1 కోటి నష్టపరిహారం ఇవ్వాలి.
- బీసీ జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్



**తాండూరు నవంబర్ 3(జనంసాక్షి):** రోడ్డు విస్తరణను ఏళ్ల తరబడి నిర్లక్ష్యం చేయడంతోనే సోమవారం చేవెళ్ల ప్రాంతంలో జరిగిన భయానక రోడ్డు ప్రమాదం కారణం అని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు , తాండూర్ బీసీ సంఘము కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ అన్నారు. చేవెళ్ల ప్రాంతంలో జరిగిన భయానక రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విచారకరం వ్యక్తం చేశారు. ఈ సంఘటనకు కారణం రోడ్డు విస్తరణను ఏళ్ల తరబడి నిర్లక్ష్యం చేయడం, ప్రజల భద్రతను పక్కన పెట్టడం. బాధ్యత వహించాల్సిన గత మరియు ప్రస్తుత ప్రభుత్వాలు, సంబంధిత శాఖలు ప్రజాప్రతినిధుల వైఫల్యం కారణంగా ఈ విషాదం చోటుచేసుకుందన్నారు ప్రజల ప్రాణాలను రక్షించడం ప్రభుత్వాల ప్రాథమిక బాధ్యత. అయితే ఈ ప్రాంత రహదారి పరిస్థితిని పలు మార్లు ప్రజలు, స్థానిక సంస్థలుస హెచ్చరించినప్పటికీ సరైన చర్యలు తీసుకోకపోవడం తీవ్రమైన నిర్లక్ష్యమన్నారు.ఈ రహదారి విస్తరణను వెంటనే అత్యవసర ప్రభుత్వ ప్రాజెక్ట్‌గా ప్రకటించాలన్నారు.ఆలస్యమై ప్రాణాలు పోవడం మరలా జరగకూడదన్నారు.48 గంటల్లో రోడ్డు విస్తరణ యాక్షన్ ప్లాన్‌ను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషాదంలో ప్రాణాలు కోల్పోయిన కుటుం బాలకు కనీసం రూ.1 కోటి నష్టపరిహారాన్ని ప్రభుత్వం తక్షణం ప్రకటించి, వెంటనే చెల్లించాలని తెలిపారు.గాయపడిన వ్యక్తులకు ఒక్కొక్కరి కీ కనీసం రూ.25 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించాలన్నారు. వారికి కార్పొరేట్ హాస్పి టల్‌లో ఉచితంగా వైద్య చికిత్స అందించాలని రాజ్ కుమార్ డిమాండ్ చేశారు.

# ఆర్టీసీ బస్సు ప్రమాదంపై కొప్పుల మహేష్ రెడ్డి దిగ్భ్రాంతి



**దోమ నవంబర్ 03 (జనంసాక్షి):** ఈరోజు తెల్లవారుజామున చేవెళ్ల , మీర్జగూ డలో జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాదం పైన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తీవ్ర దిగ్భ్రంధి వ్యక్తం చేశారు,మరణించిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకో వాలని అండగా ఉండాలని తెలిపారు. గాయపడ్డ ప్రయాణికులకు మెరు గైన వైద్యం అందించాలని ప్రభుత్వానికి సూచించారు. మరణించిన కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలుపుతూ, వారి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తూన్నా.

చేవెళ్ల రోడ్డు ప్రమాదంపై గోర్ బంజారా హక్కుల సాధన సమితి ఆగ్రహం

# ప్రజల ప్రాణాలతో ప్రభుత్వం ఆటలాడుతోంది వినోద్ జాదవ్ డిమాండ్



**దోమ నవంబర్ 03 (జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 21 మంది మృతి చెందిన ఘటనపై గోర్ బంజారా హక్కుల సాధన సమితి వ్యవస్థాపకులు వినోద్ జాదవ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి ఆత్మలకు శాంతి చేకూరాలని దేవునిని ప్రార్థించారు. వినోద్ జాదవ్ మాట్లాడుతూ – "అప్ప జంక్షన్ నుండి వికారాబాద్ వరకు రోడ్డు పనులు సంవత్సరాలుగా నిలిచిపోయా యి. ప్రజలు ప్రతిరోజూ ప్రాణాలను పణంగా పెట్టి ప్రయాణం చేస్తున్నారు. గతంలో టీఆర్ఎస్ పాలనలోనూ, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలోనూ ఈ రోడ్డు సమస్యపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు," అని విమర్శించారు. అదేవిధంగా, ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన అక్క చెల్లెలు దుర్మరణం పాలవడం, తల్లిదండ్రులు కూడా మృతి చెందడంతో చిన్నపిల్లలు అనాథలుగా మారడం ఎంతో దారుణమని ఆయన పేర్కొన్నారు. "ఇదే సంఘటన రాజకీయ నాయకుల కుటుంబంలో జరిగి ఉంటే వెంటనే రోడ్డు పనులు ప్రారంభించేవారు. కానీ సామా న్య ప్రజల ప్రాణాలకు విలువ ఇవ్వడం లేదు," అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మన్నెగూడ నుండి హైదరాబాద్ వరకు రోడ్డు పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని, వాహనాలు ట్రాఫిక్ మాదిరిగా నెమ్మదిగా కదులుతున్నాయని ఆయన తెలిపారు. "అప్ప జంక్షన్ నుండి మన్నెగూడ వరకు నాలుగు లైన్ల రోడ్డు పనులు తక్షణమే ప్రారంభించి ప్రజల ప్రాణాలను కాపాడాలని, అమాయకులతో ఆడుకో వద్దని" వినోద్ జాదవ్ డిమాండ్ చేశారు.

# చేవెళ్లలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం

- నా హృదయాన్ని తీవ్రంగా కలచివేసింది..
- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి



**మొయినాబాద్ నవంబర్ 3 (జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మిర్జగూడ స్టేజి వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తాండూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీకొన్న ఈ దుర్ఘటనలో 20 మంది ప్రయాణికులు మృతి చెందిన ,ఈ విషాద రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పో యిన కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.వాళ్ల కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యం ఇవ్వాలని ప్రార్థిస్తున్నాను, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని వారి కుటుంబాలకు దేవుడు మనోధైర్యం ఇవ్వాలి అని ఆకాంక్షిస్తున్నాను...మృతుల కుటుంబాలను, గాయపడిన వారిని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.. నగరానికి అతి సమీపంలో ఉన్న చేవెళ్ల అభివృద్ధి మాత్రం శూన్య హస్తంగా మిగిలింది ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వాలు సత్వర చర్యలు తీసుకొని ఈ రోడ్డు నిర్మాణానికి కృషి చేయగలరని కొంపల్లి అనంత రెడ్డి గారు అన్నారు.

# నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పని చేసే కార్మికుల పీ ఎఫ్ వివరాలు తెలపాలి

## ఏఐటీయూసీ మున్సిపల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఏసు రత్నం



**నిజాంపేట్ నవంబర్ 3 (జనంసాక్షి):** కుతుబుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికుల , ఉద్యోగాల పిఎఫ్ లో జమాయిన వాటి వివరాలు తెలపాలని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ శ్యామ్ సుందర్ కు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు . ఈ కార్యక్ర మంలో ఏఐటీయూసీ మున్సిపల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఏసు రత్నం మాట్లాడుతూ గ్రామ పంచాయితీగా ఉన్నపుడు పిఎఫ్ పాస్ బుక్స్ ఇచ్చే వారు అందులో అన్ని వివరాలు ఉండేవి. ఇప్పుడు ఆన్లైన్ అయినా తరువాత కార్మికులకు పిఎఫ్ సంబందించిన ఎలాంటి వివరాలు అందుబాటులో లేవని గుర్తు చేశారు. అందుకే ప్రతి మూడు నెలలకి పిఎఫ్ వివరాలు నోటిస్ బోర్డు పై పెట్టాలని తద్వారా కార్మికులకు పిఎఫ్ వివరాలు అందుబాటులో ఉంటాయని వారు సూచించారు. ఈ కార్యక్రమం ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్, యాదయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పరిహారం అందిస్తుంది కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి

**మహేశ్వరం,నవంబర్ 3 (జనంసాక్షి):** టీజీఐసీసీకి భూములు ఇచ్చిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం అందిస్తుందని కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి అన్నారు.సోమవారం కందుకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తిమ్మాపూర్ గ్రామ రెవిన్యూ పరిధిలోని 38,162 సర్వే నంబర్లలలో 562 ఎకరాలకు సంబంధించిన రైతులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.ఎకరాకు 82 లక్షల రూపాయలు నష్ట పరిహారం,ఎకరా భూమి ఇచ్చిన రైతులకు 121 గజాల చొప్పున ప్లాటును ప్రభుత్వం ఇస్తుందన్నారు.భూమిలో కట్టడాలు,చెట్లు ఉన్న పరిహారం అందజేస్తామన్నారు.



# సహాయక చర్యలో చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్ కు గాయాలు



**చేవెళ్ల, నవంబర్ 03 (జనంసాక్షి):** సోమవారం జరిగి న రోడ్డు ప్రమాద సహాయక చర్యలో పాల్గొన్న చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ కాళ్లపైకి ఎక్కిన జేసీబీ. కాలికి తీవ్రం గా గాయం కావడంతో సీఐని సైతం ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.